## పోస్టర్ ఆవిష్కరణ

సైదాపూర్, ఫిబ్రవరి18: మండలకేంద్రం లోని పోలీస్‌స్టేషన్‌లో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఫ్రీ లీగల్‌సెల్ సర్వీసెస్‌కు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఉచిత న్యాయం కోసం ప్రజలు 15100 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పారా లీగల్ వలంటీర్ చల్లూరి రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి

మాపకొండూర్, ఫిబ్రవరి 18: మానకొండూర్ నియోజకవర్గ స్థాయి పరిధిలో సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను మంగళవారం మానకొండూర్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేకాధికారి శ్రీధర్ హాజరై సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**NOTICE**

**IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT: HUZURABAD**
**O.S.No. 07 of 2023**

Between:
Koyeda Ramesh ...Plaintiff
AND
Busa Bhagyalaxmi and others ...Defendants

To,
**D4) Thirunagiri Uma Devi W/o. Satyanarayana Reddy Age: 61 yrs, Occ: Household, R/o. H.No. 3-111,Bornapally village of Huzurabad Mandal of Karimangar Dist.**

Please take notice that, the above named plaintiff has filed the above suit for Declaration of title against you the Defendant no. 4 and others and the case is posted on 25-02-2025 for your appearance, if you have any objection in this regard you may appear before the Hon'ble Senior Civil Judge Court at Huzurabad by person or by pleader on 25-02-2025 at 10:30 a.m., otherwise the matter will be proceeded according to law.

// By Order of the Court //

Sd/- **P. SRIDHAR BABU**
Advocate, Huzurabad. Cell: 9849210728

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL MAGISTRATE OF FIRST CLASS : AT : HUZURABAD
O.S. No. 3 of 2023

Between :
ICICI Bank Limited ...Plaintiff
AND
Thipparapu Sudheer ...Defendant

To,
1. Thipparapu Sudheer
S/o Raja Mallaiah
H. No. 3-76, Saidapur,
Near Bus Stand, Huzurabad-505468

Please take Notice that the above O.S. No. 3 of 2023 is stand posted to 28.02.2025 at 10:30 AM for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. If you fail to appear, then the matter will be heard in your absence.

(By Order of The Court)

Hyderabad 03.02.2025
B. Praveen Kumar
Advocate
Cell No. 9618131713


నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★ Malyala Shankar, S/o. Rajaiah, (old Name), H.No. 2-6-11/బి/1 Sanjeevaiahnagar, Sircilla Town & Mandal , Rajanna Sircilla Dist. My Name was Changed to MALYALA SUNEETH S/o. Rajaiah (New Name)
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189


# చివరి ఆయకట్టు వరకు సాగునీరందించాలి

కలెక్టరేట్, ఫిబ్రవరి 18: జిల్లాలో యాసంగి పంటల సాగుకు చివరి ఆయకట్టు వరకు నీరందించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. వేసవిలో సాగు, తాగునీటి ఎద్దడి నివారణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం, జిల్లా అధికారులతో సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నగరంలో, గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. నీటి సరఫరాల పైప్‌లైన్లు, పంపులు, ఇతరత్రా ఏవైనా మరమ్మతులుంటే ఇప్పటినుంచే పూర్తిచేయాలన్నారు. సబ్‌స్టేషన్ల వారీగా నిత్యం విద్యుత్ వినియోగానికి సంబంధించిన నివేదికను అందజేయాలని, విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అంతకుముందు నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ, రైతు భరోసాపై గ్రీవెన్స్ సెల్ జిల్లాలో ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరమే రేషన్‌కార్డుల పంపిణీపై దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయంగా సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, వ్యవసాయ, మున్సిపల్, నీటిపారుదల, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థినులతో కలిసి కెరీర్ ఆప్షన్స్ చార్ట్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్

## లక్ష్య నిర్దేశంతోనే ఉత్తమ ఫలితాలు సాధ్యం: కలెక్టర్

కలెక్టరేట్, ఫిబ్రవరి 18 : లక్ష్యం నిర్దేశించుకుని ప్రణాళికా బద్ధంగా చదివినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించడం సాధ్యమవుతుందని, ఈ దిశగా బాలికలు కృషి చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. నగరంలోని కశ్మీర్‌గడ్డలో గల ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహాన్ని మంగళవారం రాత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని మెస్, బాలికల వసతి గదులు, ఆర్వో వాటర్ ప్లాంట్ పనితీరును పరిశీలించారు. పోషకాహారం అందించే విధానంపై విద్యార్థినులనడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమాన్ని కాంక్షించి అందిస్తున్న సౌకర్యాలను, స్వేచ్ఛను సద్వినియోగం చేసుకుని, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి, ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలువాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమయ్యే కెరీర్ ఆప్షన్ చార్ట్‌ను విద్యార్థినులతో కలిసి ఆవిష్కరించారు. దీని ద్వారా విద్యార్థులకు ఉన్న ఉపాధి అవకాశాలపై వివరించారు. కలెక్టర్‌తో పాటు హాస్టల్ సందర్శించిన వారిలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో కె.మహేశ్వర్, ఎస్సీ వెల్ఫేర్ ఈడీ నాగార్జున, జిల్లా బీసీ సంక్షేమాధికారి అనిల్ ప్రకాశ్, హాస్టల్ ప్రత్యేకాధికారి రాంబాబు, వార్డెన్ విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.

## 'పది'లో వంద శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 18: రానున్న పదో తరగతి పరీక్షలపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించేలా చూడాలని, విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. పదో తరగతి పరీక్షలకు సన్నద్ధతపై మంగళవారం మండల విద్యాధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత సంవత్సరం పదో తరగతి డ్రాపవుట్ అయిన విద్యార్థుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వారికి అవసరమైన స్టడీ మెటీరియల్ అందించాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఇందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, సాయంత్రం విద్యార్థులు అలసిపోకుండా స్నాక్స్ అందించాలని ఆదేశించారు. మండల విద్యాధికారులు ప్రభుత్వ హాస్టళ్లను సందర్శించి విద్యార్థుల చదువును పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌పై వామపక్షాల నిరసన

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 18: కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌పై రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు తెలంగాణ చౌక్‌లో మంగళవారం సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి, సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, కేంద్ర బడ్జెట్‌లో జిల్లాకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కేటాయింపులు చేసిందని, పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం కోసం నిధుల్లో కోతలు పెడుతున్నదని ఆరోపించారు. బీమా రంగంలో విదేశీ పెట్టుబడులు ఆహ్వానిస్తూ కేంద్ర ప్రభుత్వ బీమా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు. కేంద్ర బడ్జెట్‌లో జిల్లాకు నిధులు తీసుకురావడంలో ఎంపీ, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ విఫలమయ్యారని ఆరోపించారు. జిల్లాకు న్యాయం చేయలేని బండి సంజయ్‌కుమార్ మంత్రి హోదాలో దేశానికి ఏమిచేస్తారని ప్రశ్నించారు. ఆయన తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ట్రిపుల్ ఐటీ, కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే పనులను చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను సవరించి, పేద మధ్యతరగతి ప్రజల ప్రయోజనాల కోసం బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలన్నారు. కేంద్రం తన వైఖరి మార్చుకునే వరకు ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు గుడికందుల సత్యం, శ్రీనివాస్, పైడిపల్లి రాజు, బుచ్చన్న, యుగేందర్, మారుతి పాల్గొన్నారు.

## గిరిజన జాతికి స్ఫూర్తి ప్రదాత సేవాలాల్

కలెక్టరేట్, ఫిబ్రవరి 18 : గిరిజన జాతి సంక్షేమమే ధ్యేయంగా పోరాడిన సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బానోతు కిషన్‌నాయక్ పేర్కొన్నారు. నగరంలోని భగత్‌నగర్‌లో గల ఆసంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సేవాలాల్ జయంతి వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, కొండలు, కోనల్లో సంచరించే గిరిజనులకు ఒకేచోట స్థిర నివాసం ఏర్పరుచుకునేలా అవగాహన కల్పించిన మహనీయుడు సేవాలాల్ అని కొనియాడారు. పట్టణ ప్రజలతో పోటీపడేలా అన్ని రంగాల్లో గిరిజనులు ముందుండేలా ప్రోత్సహించి, వారిలో అనాదిగా నెలకొన్న మూఢ రుగ్మతలను రూపుమాపారని గుర్తు చేశారు. కార్యక్రమంలో టీజీఈడబ్ల్యూఏ సంఘ జిల్లా ప్రతినిధులు కరంటోతు జుమ్మేలాల్, భూక్యా రమేశ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మానకొండూర్ రూరల్, ఫిబ్రవరి 18: పిల్లలు మత్తు పదార్థాలు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని చైల్డ్ హెల్ప్‌లైన్ జిల్లా కోఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్ సూచించారు. అన్నారం జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం కాన్షియస్‌నెస్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మత్తు పదార్థాలు, పరిమితికి మించి సోషల్ మీడియా వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు వివరించారు. అనంతరం దేవంపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం, తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్‌శాఖ ఎస్సై భారతి, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిగురుమామిడి, ఫిబ్రవరి 18: మండలంలోని చిన్న ములకనూరు గ్రామంలోని మోడల్ స్కూల్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు సోషల్ మీడియా ప్రభావంపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతినిధులు కవిత, శైలజ మాట్లాడుతూ, సోషల్ మీడియా, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హర్షిత్ కౌర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 'బీసీ పల్లె బాట' విజయవంతం చేయాలి

- బీసీ ఆజాదీ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 18: బీసీ హక్కుల సాధన కోసం మార్చి 6 నుంచి చేపట్టనున్న బీసీ పల్లె బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ ఆజాదీ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్ పిలుపు నిచ్చారు. నగరంలోని ప్రెస్ భవనంలో మంగళవారం ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుడికాల భాస్కర్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీ పోరాటాన్ని రాష్ట్రంలో విస్తృతం చేయడం కోసం బీసీ పల్లె బాట కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. దేశ జనాభాలో 60 శాతం ఉన్న బీసీల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులో అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. రాజ్యాంగ పరంగా బీసీలకు దక్కాల్సిన రిజర్వేషన్లు లభించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణన కోసం మరోమారు చేపడుతున్న సర్వేను బీసీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మార్చి 6 నుంచి తలపెట్టిన బీసీ పల్లె బాట విజయవంతం కోసం మేధావులు, యువత, విద్యావంతులు, ఉద్యమకారులు. ప్రగతిశీల వాదులు కలిసి రావాలన్నారు. అనంతరం ఫెడరేషన్ జిల్లా కన్వీనర్‌గా చిట్కూరి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సంపత్ కుమార్‌ను నియమించారు. కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ రేవంత్‌గౌడ్, నాయకులు రాజు, రాములు, ప్రవీణ్ పాల్గొన్నారు.


## బాధిత కుటుంబానికి పరామర్శ



రాజనర్సయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర, ఫిబ్రవరి 18 : మండలంలోని బూరుగుపల్లి గ్రామ పంచాయతీ కార్మికుడు కొలపాక రాజనర్సయ్య మంగళవారం మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ వేర్వేరుగా పరామర్శించారు. రాజనర్సయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే రూ.10 వేలు. మాజీ ఎమ్మెల్యే రూ.5 వేలు అందజేశారు. మాజీ ఎమ్మెల్యే వెంట నాయకులు సాగి మహిపాల్‌రావు, దూలం శంకర్‌గౌడ్, గడ్డం స్వామి, ఎమ్మెల్యే వెంట సాగి అజయ్‌రావు, భైరిశెట్టి సంపత్ తదితరులు ఉన్నారు.

## ఆశ కార్యకర్తలకు శిక్షణ



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకటరమణ

విద్యానగర్, ఫిబ్రవరి 18: జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటరమణ మంగళవారం తన కార్యాలయంలో హుజూరాబాద్ డివిజన్‌కు చెందిన ఆశ కార్యకర్తలకు పునశ్చరణ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆశ కార్యకర్తలు చేస్తున్న కృషి, సేవలను అభినందించారు. ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాలు పెరిగేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బీపీ, షుగర్, గుండెపోటు, క్యాన్సర్ వంటివి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని సూచించారు. కుక్క కాటు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. 2030 వరకు రేబిస్ వ్యాధితో మరణించే వారు ఉండకూడదనే లక్ష్యంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు ఉమాశ్రీరెడ్డి, విమల, రాజగోపాల్, రవీందర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## గౌడకులస్తులు రాజకీయంగా ఎదగాలి

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 18: గౌడ కులస్తులు రాజకీయంగా ఎదగాలని సర్వాయిపాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోడూరి పరశురాంగౌడ్ పిలుపునిచ్చారు. నగరంలోని ప్రెస్ భవనంలో రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులతో కలిసి మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజకీయ పార్టీలు గౌడ కులస్తులకు సముచిత స్థానం కల్పించాలన్నారు. త్వరలో జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రసన్న హరికృష్ణ గౌడ్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. విద్యావంతుడు, పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నాడని, పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ప్రసన్న హరికృష్ణ గౌడ్‌ను గెలిపించాలని కోరారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

వీణవంక, ఫిబ్రవరి 18: మామిడాలపల్లి గ్రామ శివారులోని మానేరువాగు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. మామిడాలపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని బొంగోని తిరుపతి, డ్రైవర్ బైరగోని సతీశ్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## 20న 'చలో విద్యుత్ సౌధ'

వీణవంక, ఫిబ్రవరి 18: ఆర్టిజెన్‌లను కన్వర్షన్ చేయాలని, సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో ఈ నెల 20న హైదరాబాద్‌లో తలపెట్టిన చలో విద్యుత్ సౌధ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీవీఏసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఊట్ల ప్రభుదాస్, పీ రఘునాథ రెడ్డి ప్రకటనలో కోరారు. ఆర్టిజెన్‌లను కన్వర్షన్ చేయకపోతే భవిష్యత్‌తో జరిగే పరిణామాలకు ప్రభుత్వం, యాజమాన్యమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించే వరకు దశల వారీగా ఆందోళనలు చేపడతామని పేర్కొన్నారు.

## 'విచారణ పేరుతో కొట్టారు?'

గన్నేరువరం, ఫిబ్రవరి18: కేసు విషయమై సోమవారం పోలీస్ స్టేషన్‌కు పిలిచి ఎస్సై నరేశ్ తనను కొట్టారని మండల కేంద్రం గన్నేరువరానికి చెందిన యువకుడు అచ్యుత్ గౌడ్ ఆరోపించాడు. గాయాల తీవ్రత అధికం కావడంతో నడవలేకపోయానని, బాధ భరించలేక మంగళవారం కరీంనగర్ ప్రభుత్వ దవాఖానలో చేరినట్లు తెలిపాడు. కాగా, దీనిపై ఎస్సై నరేశ్ వివరణ కోరగా, ఆదివారం రాత్రి అచ్యుత్ మద్యం సేవించి నేరుగా స్నేహితులతో కలిసి పోలీస్ స్టేషన్‌కు రావడంతో డ్రంకెన్ డ్రైవ్ పరీక్ష చేయగా 139 రీడింగ్ వచ్చినట్లు తెలిపారు. సోమవారం కౌన్సెలింగ్ ఇచ్చేందుకు పోలీస్ స్టేషన్‌కు రప్పించామే తప్ప, ఏమీ అనలేదని స్పష్టం చేశారు. కౌన్సెలింగ్ అనంతరం ద్విచక్ర వాహనం, ఫోన్ ఇచ్చి పోలీస్ స్టేషన్ నుంచి పంపించామని తెలిపారు.

## ఉద్యోగ విరమణ సన్మానం

శంకరపట్నం, ఫిబ్రవరి 18: మండలంలోని మొలంగూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా సోషల్ స్టడీస్ ఫోరం ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్రం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఈ నెలలో ఉద్యోగ విరమణ పొందనున్న పచ్చునూర్ పాఠశాల హెచ్‌ఎం కనపర్తి దివాకర్, రాజాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయిని నాగుల ఇంద్రను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సోషల్ స్టడీస్ ఫోరం జిల్లా అధ్యక్షుడు బండారుపల్లి తిరుపతి, ఆర్‌పీలు నెల్లి సంపత్‌కుమార్, బొప్పారపు రమేశ్, మొలంగూర్ జడ్పీ స్కూల్ ఇన్‌చార్జి హెచ్‌ఎం శ్రీనివాసరావు దేశ్‌ముఖ్, సీఆర్‌పీ మహేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో చైర్మన్‌కు సన్మానం



సింగిల్ విండో చైర్మన్ బాలాగౌడ్‌ను సన్మానిస్తున్న ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాస్

గంగాధర, ఫిబ్రవరి 18 : గంగాధర సింగిల్ విండో పాలకవర్గం పదవీకాలాన్ని మరో ఆరు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా మంగళవారం సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ దూలం బాలాగౌడ్‌ను మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సామంతుల శ్రీనివాస్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ సింగిల్ విండో డైరెక్టర్ బాబు మల్లేశం, మాజీ ఎంపీటీసీ మహేశుని ఈశ్వరయ్య, కార్యదర్శి గాలిపెల్లి రమేశ్, మాజీ ఉపసర్పంచ్ రవి తదితరులు ఉన్నారు.

## కరెంటు షాక్‌తో గేదె మృతి

మానకొండూర్ రూరల్, ఫిబ్రవరి 18: వేగురుపల్లి గ్రామ శివారులోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మంగళవారం గేదె మృతి చెందింది. గ్రామ శివారులోని మానేరు వాగు ప్రాంతంలో ఉన్న పొలాల వద్దకు గేదె మేతకు వెళ్లింది. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ నీరు, తేమతో ఉండడం వల్ల విద్యుత్ ప్రసారమై గేదె మృతి చెందినట్లు స్థానికులు గుర్తించి, విద్యుత్ లైన్‌మెన్‌కు సమాచారం అందించారు. ఆయన వెంటనే కరెంటు సరఫరా నిలిపి వేశారు. గేదె విలువ దాదాపు లక్ష ఉంటుందని యజమాని ముద్దసాని వినయ్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి, ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచెలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

### హైనా దాడిలో గేదె, దూడ..

చిగురుమామిడి, ఫిబ్రవరి 18: లంబాడి పల్లె గ్రామంలో ఆది శ్రీకాంత్ అనే రైతుకు చెందిన గేదె, దూడ హైనా దాడిలో మృతి చెందాయి. రోజువారీలాగే వ్యవసాయ బావి వద్ద పశువులను కట్టివేసి ఇంటికి వచ్చిన శ్రీకాంత్, మంగళవారం వెళ్లి చూసేసరికి రెండూ చనిపోయాయి. వెంటనే ఫారెస్ట్, పశువైద్యాధికారికి సమాచారం అందించగా, వారు పరిశీలించి పంచనామా నిర్వహించారు. గేదె, దూడ హైనా దాడిలో మృతి చెందినట్లు ఫారెస్ట్ ఎస్ఎఫ్‌వో శేఖర్, పశువైద్యాధికారి సాంబరావు నిర్ధారించారు. బాధిత రైతుకు పరిహారం అందేలా ప్రభుత్వానికి నివేదిక అందిస్తానని శేఖర్ తెలిపారు. సుమారు 98 విలువైన వేల విలువగల గేదె, దూడ మృతి చెందినట్లు రైతు శ్రీకాంత్ విలపించారు. రైతులు వ్యవసాయ బావుల వద్ద పశువులకు చుట్టూ కంచెను ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఎఫ్‌వో శేఖర్ తెలిపారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

వీణవంక, ఫిబ్రవరి 18: మండలంలోని కనపర్తి గ్రామ శివారులో పేకాడుతున్న ఎనిమిది మందిని పట్టుకొని, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు. మండలంలోని కనపర్తి గ్రామ శివారులో పేకాడుతున్నారన్న సమాచారంతో వెళ్లి వివిధ గ్రామాలకు చెందిన ఎనిమిది మందిని పట్టుకున్నట్లు చెప్పారు. వారి నుంచి 25,810 రూపాయలతో పాటు పేక ముక్కలు స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## రంజాన్‌లో ముస్లిం ఉద్యోగులకు గంట వెసులుబాటు


కలెక్టరేట్, ఫిబ్రవరి 18 : మార్చి 2 నుంచి 31వరకు ముస్లిం ఉద్యోగులకు విధి నిర్వహణలో ప్రభుత్వం గంట వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు విడుదల చేసినట్లు తెలంగాణ ముస్లిం ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అర్షద్ మంగళవారం తెలిపారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని, ముస్లింలంతా ఉపవాస దీక్షల్లో నిమగ్నమై ఉండే నేపథ్యంలో, వారు ప్రార్థనలు చేసుకునేందుకు వీలుగా, గంట ముందుగా కార్యాలయం నుంచి వెళ్లే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ముస్లిం ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో సూచించారు.

## కందుల కొనుగోలు కేంద్రాల ప్రారంభం

ముకరంపుర, ఫిబ్రవరి 18: కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం మార్కెట్ కార్యదర్శి పురుషోత్తం ప్రారంభించారు. కేంద్రంలో రైతులకు మద్దతు ధర క్వింటాలుకు రూ.7,550 చెల్లించి కొనుగోలు చేస్తారని, కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక్కడ మార్క్‌ఫెడ్, డీసీఎంఎస్ సిబ్బంది ఉన్నారు.

చొప్పదండి, ఫిబ్రవరి 18: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ మార్క్‌ఫెడ్ సౌజన్యంతో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీలో కందుల కొనుగోలు కేంద్రంను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి రాజేశ్వరి మాట్లాడుతూ, రైతులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా కందులను శుభ్రం చేసి మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి ప్రభుత్వం కల్పించే మద్దతు ధర రూ. 7,550 పొందాలని సూచించారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ కార్యదర్శి శ్రవణ్ కుమార్, సిబ్బంది సాయిరాం, మార్కెట్ సిబ్బంది తిరుపతి, గంగబాబు, రంగస్వామి, సొసైటీ సిబ్బంది శంబయ్య, రమణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు పొందిన ఉద్యోగికి సన్మానం



సింధూరెడ్డిని సన్మానిస్తున్న బొట్ల సతీశ్ కుమార్

హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి 18: ఉత్తమ పత్తి యాజమాన్య పథకం (బీసీఐ) ఆధ్వర్యంలో మలేషియాలో జరిగిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌కు ఎంపికై, ఉత్తమ మేనేజర్ అవార్డు అందుకున్న పట్టణానికి చెందిన వర్ణ సింధూరెడ్డిని నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ప్రతినిధి బొట్ల సతీశ్ సహా పలువురు మంగళవారం పట్టణంలోని సంస్థ కార్యాలయంలో సన్మానించి అభినందించారు. ఈనెల 12 నుంచి 15 వరకు మలేషియాలో జరిగిన ఈ సదస్సులో 16 దేశాల నుంచి 26 సంస్థల ప్రతినిధులు పోటీపడ్డారు. ప్రపంచ స్థాయిలో ఉత్తమ పత్తిని ప్రదర్శించిన ప్రాజెక్టుగా బొట్ల సతీశ్‌కుమార్ నేతృత్వం వహించిన ప్రాజెక్టును నిర్వాహకులు ఎంపిక చేశారు. ఉత్తమ ప్రతిభ చూపిన మేనేజర్‌గా సింధూరెడ్డికి అవార్డు దక్కింది. నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బొట్ల సతీశ్ కుమార్ మలేషియాలో జరిగిన సదస్సుకు హాజరై అవార్డును స్వీకరించారు. సన్మాన కార్యక్రమంలో డబ్ల్యూడబ్ల్యూఎఫ్- ఇండియా అసోసియేట్ డైరెక్టర్ పుల్లూరి వంశీకృష్ణ, పీయూ మేనేజర్ మహేందర్, సంస్థ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## చాణక్యోత్సవం-2025 పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కరస్పాండెంట్, పక్కన ఉపాధ్యాయులు

మానకొండూర్, ఫిబ్రవరి 18: మండల కేంద్రంలోని చాణక్య ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ ప్రారంభించి 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 22న నిర్వహిస్తున్న 'చాణక్యోత్సవం-2025' పోస్టర్‌ను కరస్పాండెంట్ ఆడెపు రవీందర్ మంగళవారం ఆవిష్కరించారు. 22న మండల కేంద్రంలోని సుప్రీం ఫంక్షన్‌హాల్‌లో సాయంత్రం 4గంటలకు 'చాణక్యోత్సవం-2025' పేరున వార్షికోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## విరాళం అందజేత




ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న యజ్ఞేష్

గంగాధర, ఫిబ్రవరి 18 : మండలంలోని నాగిరెడ్డిపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్ర స్వామి, శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయాల నిర్మాణానికి నాయకుడు వొడ్నాల యజ్ఞేష్ రూ.25 వేలు విరాళం అందజేశారు. మంగళవారం మండలంలోని మధురానగర్‌లో విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేయగా, ఆయనకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## మ్యాథమెటిక్స్‌లో జిల్లా విద్యార్థి ప్రపంచ రికార్డు

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 18: మ్యాథమెటిక్స్‌లో నగరంలోని వివేకానంద సీబీఎస్ఈ స్కూల్‌లో ఏడో తరగతి చదువుతున్న మనీష్ రావు జ్ఞాపకశక్తిలో అద్భుత ప్రతిభ చూపి ప్రపంచరికార్డు సాధించినట్లు మెమరీ కోచ్, మెమరీ అండ్ సాఫ్ట్ స్కిల్స్ ట్రైనరీ డాక్టర్ వేణుకుమార్ తెలిపారు. నగరంలోని ప్రెస్ భవనంలో విద్యార్థి మనీష్‌రావు, అతడి తల్లిదండ్రులతో కలిసి వేణుకుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, స్కైర్స్ అండ్ క్యూబ్స్ రెండు వందల వరకు జ్ఞప్తికి ఉంచుకొని కంఠత చెప్పి ప్రపంచ రికార్డు సాధించాడని తెలిపారు. మనీష్‌రావు ప్రతిభను రికార్డు రూపంలో ఇంటర్నేషనల్ జీనియస్ బుక్ రికార్డ్స్ అకాడమీ, లండన్‌కు పంపించినట్లు తెలిపారు. వారు మనీష్‌రావు ప్రతిభను గుర్తించి వారం క్రితం ఆన్‌లైన్‌లో సర్టిఫికెట్ పంపించినట్లు వెల్లడించారు. జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికెట్, నేషనల్ సూపర్ మెమరీ చాంప్ టైటిల్‌ను మనీష్‌రావుకు అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు రాధ, శ్రీనివాస్, అకాడమీ ట్రైనర్స్ తిరుపతి, హరీశ్‌కుమార్, అఖిల్ ఉన్నారు.


## నియోజకవర్గ అధ్యక్షుడిగా జంగా కొమురయ్య



నియామక పత్రాన్ని అందుకుంటున్న కొమురయ్యయాదవ్

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 18 : బీసీ ఆజాదీ ఫెడరేషన్ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడిగా నగరానికి చెందిన జంగా కొమురయ్య యాదవ్ నియామకమయ్యారు. ఈ మేరకు నగరంలోని ప్రెస్ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆసంఘం జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్ రాష్ట్ర జిల్లా నాయకుల సమక్షంలో జంగా కొమురయ్య యాదవ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జంగా కొమురయ్య యాదవ్ మాట్లాడుతూ, తన మీద నమ్మకంతో నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమించిన జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్, సహకరించిన రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుడికాల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

గంగాధర, ఫిబ్రవరి 18 : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కుంగ్‌ఫూ కరాటే పోటీల్లో మండలంలోని లక్ష్మీదేవిపల్లి నరేంద్ర పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి పతకాలు సాధించారు. నందిత్, తేజ బంగారు పతకాలు, ఆశిష్ కాంస్య పతకం సాధించగా, వారిని కరస్పాండెంట్ గోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాజేశం, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.